# భారతదేశ రాష్ట్రాలు - నృత్యాలు

**పురాతన కాలం నుంచి భారత్‌లో శాస్త్రీయ నృత్యాలు ప్రసిద్ధి చెందాయి. భారత్‌లో నాట్యానికి సంబంధించి క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 200 మధ్య కాలంలో భరతముని రచించిన 'నాట్యశాస్త్రం'. అంతేకాక ఇది వివిధ సంగీత పరికరాలు వాటి ఉపయోగం గురించి కూడా వివరిస్తుంది. శాస్త్రీయ, జానపదం, గిరిజన నృత్యాలకు భారత్ ప్రసిద్ధి. వివిధ ప్రాంతాల్లో ప్రజలు రకరకాల నృత్యాలు ప్రదర్శిస్తారు. పురాతన కాలం నుంచి ఇవి వారి సంప్రదాయంలో భాగం.**

**భరతనాట్యం :** ఇది తమిళనాడుకు చెందిన నాట్యం. దీన్ని కొన్ని శతాబ్దాలుగా దేవుడిని ఆరాదిస్తూ గుడిలో ప్రదర్శిస్తూ అభివృద్ధి చేశారు. భరతమహర్షి అనే నాట్యాచార్యుని నాట్య సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. దీనిని నేర్చుకోవడానికి దాదాపు 7 సంవత్సరాల శిక్షణ అవసరం. యామినీ కృష్ణమూర్తి, వైజయంతీమాల, రుక్మిణీదేవి అరుండల్, సోనాల్ మాన్‌సింగ్‌లు ప్రముఖ నృత్యకారులు.

**కథాకళి :** ఇది కేరళకు చెందిన నృత్య నాటిక. దీనిని బహిరంగ ప్రదేశంలో రాత్రంతా ప్రదర్శిస్తారు. నారాయణ మీనన్, వళ్లోత్తల్ కవి వంటి వారి వల్ల ప్రాచుర్యం పొందింది. కథాకళి అంటే చెడుపై మంచి విజయం గురించి కథలా చెప్పడం అని అర్థం. మృణాళినీ, రాగిణీదేవి, రీటా గంగూలీ, సారాభాయ్, శాంతారావ్ వంటి వారు కథాకళిలో సుప్రసిద్ధులు.

**కథక్ :** ఉత్తర భారతదేశంలో(రాజస్థాన్, ఉత్తరప్రదేశ్)ప్రధాన నాట్య కళ. పూర్తిగా పాదాల కదలికలపై ఆదారపడి చేసే నాట్యం. పూర్వం దీని పేరు దేశీయాట్టం. మొఘులుల వల్ల వెలుగులోకి వచ్చింది. బిర్జూ మహరాజ్, శంభూ మహరాజ్, గోపీకృష్ణ, దమయంతీ, దుర్గాలాల్, దేవిలాల్ వంటి వారు ప్రసిద్ధి చెందిన కథక్ నృత్యకారులు.

**కూచిపూడి :** ఇది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నృత్య నాటిక. కృష్ణా జిల్లాలోని కూచిపూడి గ్రామం పేరు మీదుగా సిద్ధేంద్ర యోగి, తీర్థ నారాయణ వల్ల వెలుగులోకి వచ్చింది. దీనిలో ఒక్కరే పాడుతూ నాట్యం చేస్తారు. దీనికి మరో పేరు భాగవతా మేళా. రాజారెడ్డి, రాధారెడ్డి(దంపతులు) వెంపటి చినసత్యం, శోభానాయుడు, వేదాంతం సత్యనారాయణ, జెమినీ కృష్ణమూర్తి తదితరులు ప్రముఖులు.

**మణిపూరి :** లయబద్ధంగా, సున్నితంగా చేసే తూర్పు ప్రాంతానికి(మణిపూర్) చెందిన నాట్యకళ. తల, చేతులు, పాదాలు, నడుమును ఒకే విధంగా కదుపుతూ స్త్రీ, పురుషులిద్దరూ చేసే నాట్యం. దీనిని 'జాగోయ్' నృత్యం అంటారు. రీటాదేవి, ఝువేరీ సిస్టర్స్, నిర్మలా మెహతా, బిపిన్‌సింగ్ తదితరులు.

SAKSHI

**మోహినీ అట్టం :** కేరళకు చెందిన క్లాసికల్ డాన్స్. దీనిని ఒక్క వ్యక్తే అభినయిస్తారు. తిరువాన్కూర్‌రాజు వల్ల ప్రసిద్ధి చెందింది. బైజయంతీమాల, శాంతారావు, భారతీ శివాజీ ప్రముఖులు.

**ఒడిస్సీ:** ఒడిషాకు చెందిన నాట్యం. జయదేవుని గీతాదోవిందం వల్ల వెలుగులోకి వచ్చింది. భరతనాట్యానికి దగ్గరి పోలిక కలిగి ఉంది. శ్రీకృష్ణున్ని ప్రార్థిస్తూ చేసే నృత్యం. సోనాల్ మాన్‌సింగ్, సంయుక్త పాణిగ్రాహి కేలూచరణ్, మహాపాత్ర ఇంద్రాణీ రెహ్మాన్ వంటి వారు ప్రసిద్ధ నృత్యకారులు.

**ఒట్టంతుల్లాల్ :** కేరళకు చెందిన సోలో నృత్యం. పేదవాని కథాకళిగా ప్రసిద్ధి. కుంజన్ నంబియార్ దీనిని కనిపెట్టాడు. చకియార్ కోతుకు కొన్ని మార్పులు చేసి దీనిని రూపొందించారు.

**యక్షగానం:** కర్ణాటకకు చెందిన నృత్య నాటిక. ఇది గ్రామీణ ప్రాంతానికి చెందింది. శివరామ్ కారత్ వల్ల వెలుగులోకి వచ్చింది. దోవింద భట్, విశ్వనాథ గౌడ, చంద్రగిరి అంబు వంటివారు ప్రముఖులు.

### మరికొన్ని నృత్యాలు-రాష్ట్రాలు

| నాట్యం | రాష్ట్రం |
|---|---|
| అంకియ్ నాత్ | అసోం |
| భహక వాత | ఒడిషా |
| భవయ్ | గుజరాత్, రాజస్థాన్ |
| బిడిస్య | బీహార్ |
| బిహు | అస్సాం |
| చాకియర్ కూతు | కేరళ |
| చక్రి | జమ్ము కాశ్మీర్ |
| చామర్‌గినాడ్ | రాజస్థాన్ |
| చప్పెలి | ఉత్తరప్రదేశ్ |
| చుహ్యు | పశ్చిమబెంగాల్ |
| చవిట్టు నటకం | కేరళ |
| చిరావ్(బంబోడాన్స్) | మిజోరాం |
| దాహికళ | మహారాష్ట్ర |
| దండనేటి | ఒడిషా |
| దాండియా రాస్ | గుజరాత్ |

| | |
|---|---|
| గంగోరి | రాజస్థాన్ |
| గర్బ | గుజరాత్ |
| గిడ్డ | పంజాబ్ |
| గిడ్డ పర్హూన్ | హిమాచల్‌ప్రదేశ్ |
| హికత్ | జమ్ము కాశ్మీర్ |
| జాత జతిన్ | బీహార్ |
| జత్ర | పశ్చిమబెంగాల్ |
| జుహాలన్ లీల | రాజస్థాన్ |
| కైకొట్టి కల్లి | కేరళ |
| కుమ్మి | తమిళనాడు |
| కజ్రి (కజ్రి) | ఉత్తరప్రదేశ్ |
| కయంగ | హిమాచల్‌ప్రదేశ్ |
| కరన్ | ఉత్తరప్రదేశ్ |
| కతి | పశ్చిమబెంగాల్ |
| కయంగ భజవంగ | రాజస్థాన్ |
| కాయల్ | రాజస్థాన్ |
| కొలట్టమ్ | తమిళనాడు |
| కోడియట్టమ్ | కేరళ |
| కొట్టాం | ఆంధ్రప్రదేశ్ |
| కృష్ణనట్టం | కేరళ |
| కుమ్యన్ | ఉత్తరప్రదేశ్ |
| లయ్‌హరోబ | మణిపూర్ |
| లవని | మహారాష్ట్ర |
| లిజిమ్ | మహారాష్ట్ర |
| లుడ్డి | హిమాచల్‌ప్రదేశ్ |
| లోట | మధ్యప్రదేశ్ |
| మచ | మధ్యప్రదేశ్ |

| | |
|---|---|
| మహారస్సా | మణిపూర్ |
| ముడివెట్టు | కేరళ |
| ముజ్రా | హిమాచల్‌ప్రదేశ్ |
| నౌతంకి | ఉత్తరప్రదేశ్ |
| ఓజపలి | అస్సాం |
| పందవాణి | మధ్యప్రదేశ్ |
| రశిల | గుజరాత్ |
| రౌఫ్ | జమ్ము కాశ్మీర్ |
| స్వాంగ్ | హర్యానా |
| తమాషా | మహారాష్ట్ర |
| తప్పట్టికలి | కేరళ |
| తిరుక్కుత్తు | తమిళనాడు |
| తెయ్యం | కేరళ |
| తిప్పని | గుజరాత్ |
| వీధి భాగోతం | ఆంధ్రప్రదేశ్ |

## ప్రముఖ నృత్యకారులు

**1. మల్లికా సారాభాయ్:** కూచిపూడి, భరతనాట్యంలో ప్రసిద్ధి. ఈమె అనేక సామాజిక కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించారు. ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఫ్రెంచ్ పాల్మేడి' అందుకున్నారు. 15వ ఏటనే నటిగా ప్రస్థానం మొదలుపెట్టిన ఆమె దాదాపు 30 సినిమాల్లో నటించారు.

**2.పండిట్ బిర్జు మహరాజ్:** 'కథక్'లోని లక్నో ఘరానా విభాగంలో మహరాజ్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచారు. దాదాపు అన్ని దేశాల్లో తన ప్రదర్శనలు ఇచ్చారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. దీంతోపాటు కాళిదాస్ సమ్మాన్ అవార్డు, బనారస్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఈయన తండ్రి అచ్చన్ మహరాజ్.

**3.రుక్మిణీ దేవి అరుండలే:** భరతనాట్యంలో ప్రసిద్ధిగాంచారు. 1904లో చెన్నైలో జన్మించారు. కొరియోగ్రాఫర్‌గా కూడా కొనసాగిన ఈమె భారతీయ నృత్యానికి ఎంతో సేవ చేశారు. అప్పటి ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ రాష్ట్రపతి పదవికి పోటీ చేయమని అడిగితే సున్నితంగా తిరస్కరించారు. 1956లో పద్మభూషణ్ అవార్డు పొందారు.

**4. శోవనా నారాయణ్:** కథక్‌లో ప్రసిద్ధి గాంచిన నృత్యకారిణి. 1992లో పద్మశ్రీ, 1999లో సంగీత్ నాటక్ అకాడమీ అవార్డులు పొందారు. 1970లో నృత్యకారిణిగా మారిన ఈమె పండిట్ బిర్జు మహరాజ్ వద్ద శిక్షణ తీసుకుంది. "The Dance Legacy of Patliputra" అనే పుస్తకాన్ని రాశారు.

**5. సొనాల్ మాన్‌సింగ్:** భరత్‌నాట్యం, కూచిపూడి, చాహు నృత్యాల్లో ఆరితేరారు. 1944లో ముంబైలో జన్మించారు. 1992లో పద్మభూషణ్ అవార్డు పొందింది. నాట్యకళారత్న అవార్డుతో పాటు పద్మ విభూషణ్ కూడా పొందారు.

**6. ఉదయ్ శంకర్:** 1900 లో జన్మించిన ఈయన నృత్యంతో పాటు పెయింటింగ్‌లో ప్రసిద్ధుడు. లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో పెయింటింగ్ నేర్చుకున్నారు. పద్మవిభూషణ్, దేశికోత్తమ వంటి అవార్డులు సొంతం చేసుకున్నారు.

**7. యామిని కృష్ణమూర్తి:** భరతనాట్యంలో ప్రసిద్ధి గాంచిన ఈమె పూర్తి పేరు యామిని పూర్ణతిలక కృష్ణమూర్తి. 1957 లో ఓ నృత్య ప్రదర్శనతో కెరీర్ ప్రారంభించింది. చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో జన్మించారు. మొదట రుక్మిణీ దేవి అరుండలే వద్ద శిక్షణ తీసుకున్నారు. వేదాంత లక్ష్మీనారాయణ శాస్త్రి, వద్ద కూచిపూడి, గురుపంకజ్ చరణ్ దాస్ వద్ద ఒడిస్సీ నేర్చుకున్నారు. 1990లో ఢిల్లీలో 'యామిని స్కూల్ ఆఫ్ డాన్సింగ్' ప్రారంభించారు. కూచిపూడికి ఆమె చేసిన సేవకు ఆమెను తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆస్థాన నర్తకిగా ఎంపిక చేశారు. పద్మభూషణ్, పద్మశ్రీ, సంగీత్ నాటక్ అకాడమీ అవార్డులు పొందారు. 'A Passion for Dance' అనే పుస్తకాన్ని రాశారు.

**8. వెంపటి చిన సత్యం:** 1929లో పుట్టిన సత్యం కూచిపూడి నృత్యకారుడిగా తన జీవితాన్ని ప్రారంభించారు. కూచిపూడికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. వేదాంత లక్ష్మీ నారాయణ శాస్త్రి వద్ద శిక్షణ తీసుకున్నారు. పద్మభూషణ్, సంగీత్ నాటక్ అకాడమీ ఫెలోషిప్ అందుకున్నారు. అనారోగ్య కారణాల వల్ల 2012లో మరణించారు.